5వ వార్డులో అన్నసమారాధన

విశాలాంధ్ర - కొమ్మాది: ఐదవ వార్డ్‌లో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అన్నసమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని 5వ వార్డు కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ సభ్యురాలు మొల్లి హేమలత ప్రారంభించి భక్తులకు తన స్వహస్తాలతో అన్న ప్రసాద వితరణ చేశారు. వార్డు పరిధిలో గల అయ్యప్ప నగర్, సద్గురు సాయినాథ్ కాలనీ, పరదేశి పాలెం, వైయస్సార్ కాలనీ తదితర ప్రాంతాల్లో ఘనంగా అన్న సమరాధనలు జరిగాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు, కొండపు రాజు, ఓలేటి శ్రావణ్, వంక నూకరాజు, మోకర రవికుమార్, ఈమంది రాజు, కోలా వెంకటేష్, కోసూరు మాధవ పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిలో దర్గాగా నిర్మాణం

- తీసుకున్న అనుమతి ఓ చోట... నిర్మాణం మరోచోట...
- 300/2లో 12 సెంట్లు, 301లో 55 సెంట్లు రాస్తా భూముల్లో నిర్మాణం
- జోన్ 2లో నిబంధనలు వద్దు... ముడుపులే ముద్దు....

విశాలాంధ్ర - పీఎం పాలెం: మధురవాడ జోన్‌లో ఎలాంటి అక్రమాలకు పాల్పడినా అడిగే వారుండరు. కబ్జాలు చేసినా నగరపాలక సంస్థ (జీవీఎంసీ) అధికారులు కళ్లు మూసేసుకుంటారు. జోన్ 2లో 8వ వార్డు షిప్ యార్డ్ లే అవుట్ ఫేజ్ 1లో తాజాగా బయటపడిన బాగోతాన్ని చూస్తే మహా మాయగాళ్లు సైతం ముక్కున వేలేసుకుంటారు. ఒక విలాసవంతమైన ప్రాంతంలో ప్రభుత్వ భూమిలో ఏకంగా 267 గజాలు ప్రభుత్వ స్థలంలో భవనం నిర్మితమైనా, అధికారులు గుర్తించ లేకపోయారంటే అవినీతి ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు.

జీవీఎంసీ 8వ వార్డ్ పరిధి మధురవాడ రెవెన్యూ సర్వే నెంబర్లు 281/p, 282/p, 284/p, 300/p, 302/p, 303/p, 305/p, 306/p, 310/pల మొత్తం విస్తీర్ణం 24 ఎకరాల 48 సెంట్లు భూమిలో 268 ప్లాట్‌లుగా చేసి షిప్‌యార్డ్ వర్కర్స్ కో ఆపరేటివ్ హౌసింగ్ బిల్డింగ్ సొసైటీ బింద్ర నగర్ ఫేస్-1 లే అవుట్‌గా తేదీ 29-6-1994న వుడా అనుమతులు (అప్రూవల్) మంజూరు చేసింది. షిప్ యార్డ్ లే అవుట్‌లో లేని ప్లాట్ నెంబర్ 211ఏ(A) అని సృష్టించి మధురవాడ సర్వే నెంబర్ 301, 300/2 ప్రభుత్వ రాస్తా భూమిని ప్లాట్‌లుగా చేసి 267 గజాలు చొప్పున ప్లాట్‌లుగా చేసి స్థలంలో దర్గాగా నిర్మాణం చేస్తున్నా పట్టించుకున్న నాడుడే కరువయ్యారు. దీనికి జీవీఎంసీ రెవెన్యూ విభాగం, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు తమ వంతు సహకారాన్ని అందించారు. ఆక్రమణదారుడు వద్ద ఉన్న పత్రాలకు ప్రస్తుతం నిర్మాణం జరుగుతున్న భూమికి ఎటువంటి సంబంధం లేనప్పటికీ దర్గాగా నిర్మాణం కొనసాగుతుంది. తప్పుడు ధ్రువపత్రాలతో సుమారు 30 కోట్లు రూపాయలు ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు కొన్ని జరగగా ప్రస్తుతం నిర్మిస్తున్న నిర్మాణం వివాదాస్పదంగా మారింది. దీంతో తీగ లాగితే డొంక కదిలినట్లు 67 సెంట్లు ప్రభుత్వ రాస్తా భూమి బయట పడింది. ఈ భూమికి జిరాయితీ భూమిలో వున్న పత్రాలు చూపిస్తూ ప్రభుత్వ భూమిలో నిర్మాణం కొనసాగుతుంది. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవంతికి అధికారులు పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. అధికారులకు ఆక్రమణలో వాటాలు ముట్ట చెప్పడంతో జరుగుతున్న ఆక్రమణలపై చూసి చూడనట్టు వ్యవహరి స్తున్నారు. ప్రభుత్వ భూములను ప్రజా అవసరాలకు ఉపయోగపడేలా చర్యలు చేపట్టాల్సిన రెవెన్యూ, జీవీఎంసీ, విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యం వల్ల రోజు రోజుకు మధురవాడలో ప్రభుత్వ భూములు ఆక్రమణలు పెరిగిపోతున్నాయి. ఖాళీ ప్రభుత్వ భూముల పై కబ్జాదారులు విరుచుకుపడుతున్నారు. ఆ భూముల వివరాలు తెలుసుకొన్న వెంటనే అక్కడ గెద్దల్లా వాలిపోతున్నారు. ఆ భూములకు సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకొన్న వెంటనే రాత్రికి రాత్రే అక్కడ పాగా వేస్తున్నారు. రకరకాల వ్యూహాలతో ప్రభుత్వ భూములు కొట్టేసేందుకు నకిలీ పత్రాలు సృష్టిస్తూ భారీ భవంతులను ప్రత్యేకంగా నిర్మిస్తున్నారు. గూగుల్ మాయ చేసి దొంగ సర్వే నంబర్లుతో విలువైన భూములను కొట్టేసి భారీ భవంతులు నిర్మిస్తున్నారు. అధికారుల సహకారంతో రాజకీయ పార్టీల నేతల అండతో ఇష్టానుసారంగా

వ్యవహరిస్తున్నారు. ఇదే తరహాలో కబ్జా దార్లు రెచ్చిపోయి తాజాగా జోన్ 2 పరిధిలో బిల్డర్లు అనేక అక్రమ నిర్మాణాలకు తెర లేపారు. తాజాగా జీవీఎంసీ రెవెన్యూ అధికారుల అండదండలతో విలువైన భూములను ఆక్రమణదారులు తమ ఖాతాలో కలిపేసుకున్నారు. ప్రభుత్వ స్థలాలు కాజేయడానికి రక రకాల వ్యూహాలతో దూసుకుపోతున్నా సరే చెక్ పెట్టాల్సిన అధికారులు ఆక్రమణదారులకు వెన్నుదన్నుగా నిలుస్తున్నారు అనడానికి ఇదే ఉదాహరణ. ఇప్పటికైనా ఉన్నతాధికారులు వీటిపై దృష్టిసారించి అక్రమ నిర్మాణాలు తొలిగించి, భూములను స్వాధీన పరుచుకోవాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. వాస్తవానికి నింబంధనల ప్రకారం ఇంటి పన్ను వేయాలంటే ఆ ఇంటికి సంబంధించిన ప్రభుత్వం మంజూరు చేసిన పట్టా లేకుంటే రిజిస్టర్డ్ డాక్యుమెంట్ తప్పనిసరి అయితే ఈ ఆక్రమణకు ఆ నింబంధలను పాటించకుండా కాసుల మత్తులో ప్రభుత్వ భూమికి పన్ను విధించడంపై భారీ ముడుపులు అందుకొంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. విద్యుత్ శాఖ నింబంధలను ప్రకారం ఎవరికైనా విద్యుత్ కనెక్షన్ కావాలంటే సంబంధించిన పత్రాలను మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకుంటే వచ్చిన దరఖాస్తులను సంబంధిత లైన్ ఇన్స్పెక్టర్, లైన్ మ్యాన్ క్షేత్ర స్థాయిలో పరిశీలించి దరఖాస్తుదారుడు సమర్పించిన పత్రాలను సరిచూసి విద్యుత్ మీటర్‌ను మంజూరు చేయాల్సి ఉంటుంది కానీ దానికి విరుద్ధంగా అక్రమదారుల కను సన్నల్లో అధికారులు గుడ్డిగా మంజూరు చేస్తున్న వైనం బయటపడింది.

నేత్రదానంపై మరింత అవగాహన అవసరం

– ప్రాంతీయ నేత్ర వైద్యాలయం సూపరింటెండెంట్ డాక్టర్ మీనాక్షి

విశాలాంధ్ర - విశాఖ సిటీ: దేశంలో అనేకమంది నేత్ర సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని, ఒకరు దానం చేసిన నేత్రాలు మరో ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపుతాయని ప్రాంతీయ నేత్ర వైద్యాలయం సూపరింటెండెంట్ డాక్టర్ వి.మీనాక్షి పేర్కొన్నారు. 40వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు సందర్భంగా ఆగస్టు 25 నుంచి సెప్టెంబర్ 8వ తేదీ వరకు కంటి దానం పక్షోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ఆదివారం ఆర్‌కే బీచ్ కాళిమాత టెంపుల్ నుండి వైఎంసీఏ వరకు జిల్లా అంధత్వ నివారణ సంస్థ, మోహిన్ ఐ బ్యాంక్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన నేత్రదాన అవగాహన ర్యాలీని డాక్టర్ మీనాక్షి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ జ్యోతిర్మయి, గాయత్రి మెడికల్ కాలేజీ డాక్టర్ తారకేశ్వర రావు, ఎన్‌ఆర్‌ఐ హాస్పిటల్ డాక్టర్ ధర్మరాజులతో కలసి నేత్ర దానం ఆవశ్యకత అవగాహనపై డాక్టర్ వి.మీనాక్షి మీడియాతో మాట్లాడతూ నేత్రదానంపై ప్రజల్లో మరింత అవగాహన పెరగాలన్నారు. వ్యక్తి చనిపోయిన తర్వాత 6 నుంచి 8 గంటల వ్యవధిలో నేత్రాలు దానం చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్యశాల సిబ్బంది, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థులు, ఆంధ్ర మెడికల్ కళాశాల విద్యార్థులు, ఎల్‌వి ప్రసాద్ ఐ హాస్పిటల్, మోహిసిన్ ఐ బ్యాంక్ ప్రతినిధులు, శంకర్ ఫౌండేషన్ హాస్పిటల్, గీతమ్స్ హాస్పిటల్, ఎన్‌ఆర్‌ఐ హాస్పిటల్, విశాఖ ఐ హాస్పిటల్‌ల వైద్యులు, వైద్య విద్యార్థులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు జీవనోపాధి కల్పించాలి

విశాలాంధ్ర - విశాఖ సిటీ: రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతో ఆదాయం కోల్పోయిన ఆటోలు వ్యానులు జీప్ డ్రైవర్లకు ప్రత్యామ్నాయ జీవనోపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఆదివారం ఉదయం అక్కయ్యపాలెం హైవే జంక్షన్లో డ్రైవర్లు ఆందోళన చేపట్టారు. ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వామనమూర్తి మాట్లాడుతూ ఫ్రీ బస్ పథకంతో ఆదాయం కోల్పోయిన డ్రైవర్లకు ప్రత్యామ్నాయ జీవనోపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో కూటమిప్రభుత్వం డీజిల్ ,పెట్రోలు, థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్, రోడ్ టాక్స్, వంట గ్యాస్, నిత్యవసర వస్తువుల, వాహన విడిభాగాలు, టోల్ ప్లాజా ధరలు భారీగా పెంచి డ్రైవర్లకు కంటిమీద కునుకు లేకుండా చేస్తుందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆటో అండ్ మోటార్ వాహన డ్రైవర్లకు 15000 రూపాయలు ఆర్థిక సహాయం చేస్తామన్న ఇచ్చిన హామీను వెంటనే అమలు చేయాలి, కాంపౌండ్ ఫీజులు పెంచే జీవో నెంబర్ 21, 31 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రవి కృష్ణ, కేలం శివ, స్టాండ్ అధ్యక్షులు కే.నూకరాజు, జి.నందీశ్వరరావు, శంకర్, సిహెచ్ శ్రీనివాసరావు, వి.సన్యాసిరావు, నర్సింగు, ఈశ్వరరావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

హెచ్పీసీఎల్ ఉద్యోగికి పదవీ విరమణ సత్కారం

విశాలాంధ్ర - ఆనందపురం: మండలంలో పాలవలస గ్రామ పంచాయతీకి చెందిన 20 సంవత్సరాలుగా విశిష్ట సేవలు అందించిన హెచ్పీసీఎల్ ఉద్యోగి పాలవలస రామనాయుడుకు కుటుంబ సభ్యుల మధ్య ఘనంగా పదవీ విరమణ శుభాకాంక్షలు

తెలిపారు. చెన్నై గుమ్మడిపూడి హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ ప్లాంట్లో బాధ్యతతో విధులు నిర్వహించి పదవీ విరమణ పొందారు. ఈ కార్యక్రమంలో తోటి ఉద్యోగులు ఏసుబాబు, రాజగోపాల్, నారాయణ, హెచ్‌కె ఐజ, రాజ్ కుమార్, కుటుంబ సభ్యులు నిమ్మల అప్పలరాజు, గేదెల శ్రీనివాస్, నిమ్మల సోమరత్నం, రోహిణి, పాలవలస అప్పలరాజు, లక్ష్మి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

రెడ్డిపల్లి ఎరువులు షాపు యజమానికి మెమో

విశాలాంధ్ర - పద్మనాభం: పద్మనాభం మండలంలో రెడ్డిపల్లి పంచాయతీ పరిధిలో అనుమోలుశెట్టి వెంకట్రావు ఎరువులు మందులు షాపునకు మండల వ్యవసాయ అధికారి ఏవీఎస్ సెలవు మెమో జారీ చేశారు. యూరియా బస్తా కావాలంటే దుబ్బు గులుకలు కొనాలని షాప్ యజమాని రైతులను డిమాండ్ చేస్తే తగు చర్యలు తప్పవని తెలియజేశారు. ఒకవేళ రైతు ఇష్టపూర్వకంగా కొంటే తప్ప, తప్పనిసరిగా గులుకుల మందు కొనాలని రైతులను ఇబ్బంది పెట్టకూడదని తెలియజేశారు. అలా జరిగిన పక్షంలో ఆ షాపు యజమాని లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు.

భవనంపై నుండి జారిపడి కార్మికురాలు మృతి

విశాలాంధ్ర - పీఎం పాలెం : ప్రమాదవశాత్తు ఓ మహిళ వృద్ధ భవన నిర్మాణ కార్మికురాలు మృతి చెందిన సంఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. సహచర భవన నిర్మాణ కార్మికులంతా కన్నీరు మున్నీరై విలపించారు. ఆదివారం ఉదయం పెద్ద రుషికొండ ఆదిత్య అపార్ట్మెంట్స్ వెనుక

నిర్మాణంలో ఉన్న భవనం పై నుండి జారిపడి భవన నిర్మాణ కార్మికురాలు ఆరిలోవ తోటగరువుకు చెందిన చందకసత్యాలు (48)గా పోలీసులు గుర్తించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పీ.ఎం.పాలెం పోలీసులు చేరుకున్నారు. అప్పటికే మృతి చెందడంతో కేజీహెచ్ కు పోస్టుమార్టంకు తరలించారు. నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వినాయక మండపాల వద్ద భారీ అన్నసంతర్పణ

విశాలాంధ్ర - పద్మనాభం: మండలంలో పలు పంచాయతీల్లో వినాయక మండపాలు వద్ద స్థానిక గ్రామస్తులు వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు దాతల సహాయ సహకారాలతో భారీ ఎత్తున అన్నసంతర్పణ కార్యక్రమాలు

నిర్వహించారు. కురపల్లి, శేరిఖండం, పాండ్రంగి, రౌతులపాలెం, మద్ది, కృష్ణాపురం, ఏనుగు పాలెం తదితర గ్రామాలలో భారీ ఎత్తున అన్నసంతర్పణ నిర్వహించారు.

గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజుకు ఘన స్వాగతం

విశాలాంధ్ర - విశాఖ సిటీ: గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతిరాజు ఆదివారం విశాఖపట్నం విచ్చేసిన సందర్భంగా ఆయనకు ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే, బిజెపి ఫ్లోర్ లీడర్ పి.విష్ణుకుమార్ రాజు, మహారాజా బ్యాంక్ చైర్మన్ ఎం.ఆర్.కె.రాజు, మహారాజా మెడికల్ కాలేజీ చైర్మన్ బాబి స్వాగతం పలికారు.

ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈనెల 2వ తేదీన జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో ఆదివారం సాయంత్రం పర్యటన ఏర్పాట్లను పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ కలిసి పరిశీలించారు. ముందుగా కోస్టల్ బ్యాటరీ వద్ద గల హెలిప్యాడ్‌ను పరిశీలించి అక్కడ చేపట్టవలసిన చర్యలను చర్చించారు. అనంతరం హోటల్ నోవోటల్‌లో మంగళవారం జరగబోయే ఈస్ట్‌కోస్ట్ మారీటైం అండ్ లాజిస్టిక్ సమ్మిట్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి భాగస్వామ్యం కానున్నందున అక్కడ ఏర్పాట్ల గురించి అధికారులతో చర్చించారు. హెలిప్యాడ్ దగ్గర ముందస్తు చర్యలు, వీఐపీ ప్రోటోకాల్ తదితర అంశాల గురించి అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో డిసిపి అజిత, ఆర్డీవో శ్రీలేఖ, జీవీఎంసీ ఏడీసీ రమణమూర్తి, ఈపీడీసీఎల్ ఎస్.ఈ. శ్యాంబాబు, అగ్నిమాపక శాఖ అధికారి రేణుకయ్య, పోలీస్ అధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

శంకర్ ఫౌండేషన్ నేత్రదాన పక్షోత్సవ ర్యాలీ

విశాలాంధ్ర - పెందుర్తి : జీవీఎంసీ 93 వ వార్డు నాయుడు తోట సమీపంలోని శంకర్ ఫౌండేషన్, ఏపీ ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ సంయుక్తంగా 40వ నేత్రదాన పక్షం సందర్భంగా నేత్రదానం యొక్క గొప్ప లక్ష్యంపై అవగాహన కల్పించడానికి బీచ్ రోడ్‌లో ర్యాలీని నిర్వహించారు. విశాఖపట్నంలోని ప్రాంతీయ కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ డాక్టర్ మీనాక్షి ఈ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. శంకర్ ఫౌండేషన్ అధికారులు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారను శంకర్ ఫౌండేషన్ డిప్యూటీ జనరల్ మేనేజర్ కె బంగార్రాజు ఓ ప్రకటనలో తెలియజేశారు.

జీవీఎంసీ చీఫ్ ఇంజనీర్‌గా సత్యనారాయణ రాజు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: రాష్ట్రంలో గత రెండు రోజుల క్రితం పట్టణ పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్‌లో 11 మంది పర్యవేక్షక ఇంజనీర్లకు చీఫ్ ఇంజనీర్లుగా పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఆదివారం వారందరికీ చీఫ్ ఇంజనీర్లుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. జీవీఎంసీలో యస్‌ఈలుగా పనిచేస్తున్న పివివి సత్యనారాయణ రాజు, వై.కృష్ణారావులకు సీఈలుగా పదోన్నతి దక్కింది. జీవీఎంసీలో ప్రస్తుతం ఇన్చార్జి చీఫ్ ఇంజనీర్‌గా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న ఎస్‌ఈ జీవి పల్లం రాజుకు సిఈగా పదోన్నతి లభించలేదు. దీంతో జీవీఎంసీలో ఖాళీగా ఉన్న చీఫ్ ఇంజనీర్ పోస్టుకు పివివి సత్యనారాయణ రాజును నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. జీవీఎంసీలో అనేక ప్రాజెక్టులు, నీటి సరఫరా విభాగం, పబ్లిక్ వర్క్స్, స్మార్ట్ సిటీ విభాగాలు సమర్థవంతంగా సత్యనారాయణ రాజు నిర్వహించడంపై ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు ఆయనకే సీఈగా విశాఖలో నియమించాలని నిర్ణయించడంతో సీఈగా ఇక్కడే అవకాశం కల్పించారు. ఇక పదోన్నతి పొందిన మరో సీఈ వై.కృష్ణారావుకు ఏపీ టిట్కో చీఫ్ ఇంజనీర్‌గా నియమించారు. అక్కడ సీఈగా పని చేస్తున్న కె వేణు గోపాలకు స్వచ్ఛంద కార్పొరేషన్ సిఇగా డిప్యూటేషన్‌పై బదిలీ చేశారు. పదోన్నతి పొందిన వారిలో పి.సత్యనారాయణ, సిహెచ్ ధనంజయ్, ఎంసిహెచ్ కోటేశ్వరరావు, ఏ.సుధాకర్, వై.కృష్ణారావు, బి.శ్రీనివాసరావు, డి.వేణుగోపాల్, ఎం.గణేష్ బాబు, బి.నరసింహమూర్తి, ఈ.రాజేంద్ర కృష్ణ, పివివి సత్యనారాయణ రాజులు ఉన్నారు.

సంపత్ వినాయక ఆలయ ప్రాంగణంలో భారీ అన్న సమారాధన

విశాలాంధ్ర - గాజువాక: గాజువాక జోన్ పరిధి 72వ వార్డు అఫిషియల్ కాలనీలో గల శ్రీ వర సిద్ధి వినాయక స్వామి నవ రాత్రి పూజా మహోత్సవాల సందర్భంగా ఆదివారం శ్రీ సంపత్ వినాయక ఆలయ ప్రాంగణంలో బారీ అన్న సమారాధన నిర్వహించారు. ఈ అన్న సమారాధనలో సుమారు 4 వేల మంది భక్తులు పాల్గొని తీర్థ ,ప్రసాదాలను స్వీకరించారు. ఆలయ కమిటీ ప్రతినిధులు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగ కుండా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ ప్రతి ఏటా శ్రీ సంపత్ వినాయక ఆలయంలో వినాయక చవితి పండుగను

ఘనంగా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. జనసేన నాయకులు కరణం కనకారావు ప్రత్యేక పూజలు చేసారు. ఆలయ కమిటీ ప్రతినిధులు కనకారావును కండువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు అక్కి న లక్ష్మణ్ రావు, మోటూరూ మహాలక్ష్మి నాయుడు, సత్తి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

నోటీసు

మహారాజశ్రీ అనకాపల్లి సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు వారి దివ్య సముఖమునకు
E.A. 45/2024 IN E.A.10/2024
IN E.P. 35/2016 O.S. 89/2006

Between
బండారు సత్యకుమారి ....పిటీషనర్/3వ పార్టీ
And
బలిరెడ్డి అప్పలనాయుడు వగైరాలు
.....రెస్పాండెంట్/DHrs&J.Drs

To,
4&5 రెస్పాండెంట్లు
4. దాలిబోయిన ఎరుకునాయుడు S/O లేటు పోలిపల్లి
5. దాలిబోయిన బంగారమ్మ W/O ఎరుకు నాయుడు

జన యిరువురు సా. వెంకటాపురం, విశాఖపట్నం అనువార్లకు తెలియజేయునది ఏమనగా పై నెంబరు పిటీషను షెడ్యూల్ దాఖలాలో అస్తిపై పిటీషనరు అమె యొక్క హక్కు రైట్ డిక్లేర్ చేయించు వగైరా పరిహారాలు కోరుతూ మహారాజశ్రీ అనకాపల్లి ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో పై నెంబరు పిటీషను దాఖలు చేసి యున్నందున సదరు పిటిషన్‌లో మీకు ఎట్టి అక్షేపణ ఉన్నా మీరు ఖద్దున గానీ, లేదా మీ వకీలు గారి ద్వారా గాని తే 22.9.2025దీన పై కోర్టులో ఉదయం 10.30లు నుండి హాజరై మీ అక్షేపణ తెలియపరచ వలసినదిగా ఇందుమూలంగా తెలియ పరచడ మైనది. అట్లు మీరు హాజరుకాని యెడల మీ పరోక్ష మున సదరు పిటిషన్ శ్రీ కోర్టు వారు పరిహరించ దురు అని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

అనకాపల్లి
తే:30-8-2025

బివిబి జగన్నాథరావు
పి.ఎ.నరసింహం,
అడ్వకేట్, చోడవరం
పిటిషనరు/3వ పార్టీ యొక్క అడ్వకేట్

నోటీసు

మహారాజశ్రీ అనకాపల్లి సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
E.A. 46/2024 IN E.A.10/2024 IN E.P. 35/2016 O.S. 89/2006

Between
బండారు సత్యకుమారి ....పిటీషనర్/3వ పార్టీ
And
బలిరెడ్డి అప్పలనాయుడు వగైరాలు
.....రెస్పాండెంట్/DHrs&J.Drs

To,
4&5 రెస్పాండెంట్లు
4. దాలిబోయిన ఎరుకునాయుడు S/O లేటు పోలిపల్లి
5. దాలిబోయిన బంగారమ్మ W/O ఎరుకు నాయుడు

జన యిరువురు సా. వెంకటాపురం, విశాఖపట్నం అనువార్లకు తెలియజేయునది ఏమనగా పై నెంబరు పిటీషనరు/3వ పార్టీ E.A. 10/2024 నెంబరులో తే:26-2-2024దీని జరిగియున్న దన్న Delivery of possession రికార్డు చేయ వద్దని కోరుచూ పిటీషనరు/3వ పార్టీ పై నెంబరు E.A. 46/2024 నెంబరు పిటిషన్ దాఖలు చేసియున్నందున అందు విషయమై మీకు ఎట్టి అక్షేపణలున్నను పై కోర్టు వారి ఎదుట తే:22-9-2025దీని ఉదయం 10:30 ని.లకు హాజరై మనవి చేసుకొనవలెను. లేనిచో మీ పరోక్షమందు విమర్శించి తీర్మానించబడును.

అనకాపల్లి
తే:30-8-2025

బివిబి జగన్నాథరావు
పి.ఎ.నరసింహం,
అడ్వకేట్, చోడవరం
పిటిషనరు/3వ పార్టీ యొక్క అడ్వకేట్

రుద్రాక్ష గౌరీదేవికి డాక్టరేట్

విశాలాంధ్ర - పద్మనాభం: పద్మనాభ మండలం రేవిడి పంచాయితీ రౌతులపాలెం గ్రామానికి చెందిన డాక్టర్ కోన రామకృష్ణ సతీమణి "రుద్రాక్ష గౌరీ దేవి" ఆంధ్ర విశ్వవిద్యాలయం, గ్రంథాలయ సమాచార శాస్త్ర విభాగంలో పరిశోధన చేసినందుకు డాక్టరేట్ పట్టా లభించింది. "పాట్రాన్ అండ్ యూస్ ఆఫ్ ఆన్లైన్ రిసోర్స్ బై యూనివర్సిటీ స్టూడెంట్స్ ఫర్ అకాడమీ పర్పస్ ఏ స్టడీ" అనే అంశంపై ఆమె పరిశోధన చేశారు. ఈ అవార్డును విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాజశేఖర్ చేతుల మీదుగా ఆమెకు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పరిశోధనను ఆచార్య శశికళ, ధనరాజు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ సమాచార శాస్త్ర విభాగంలోని విద్యార్థులు, అధ్యాపకులు, సహాయక సిబ్బంది ఆమెను అభినందించారు.

వైద్య ఉద్యోగ హక్కులపై పోరాటాలకు సిద్ధం

ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి గిరిబాబు

విశాలాంధ్ర - విశాఖ సిటీ: వైద్య ఉద్యోగల హక్కుల పరిరక్షణకు పోరాటాలకు సిద్ధం కావాలని ఆ యూనియన్ నేతలు పిలుపునిచ్చారు. ఆదివారం ఏ.పి.మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ) ప్రభుత్వ గుర్తింపు కలిగిన సంఘం విశాఖపట్నం జిల్లా సర్వ సభ్య సమావేశం పెద్ద వాల్తేరు టీబి హాస్పిటల్ ఆవరణంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు పి.అప్పారావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.గిరిబాబు మాట్లాడుతూ ఎం.ఎన్.ఓలకు అడిషనల్ హెచ్ఆర్ఏ చెల్లించాలని, అర్హులైన ఎఫ్ఎన్ఓ, ఎంఎన్ఓలకు జూనియర్ అసిస్టెంట్ పదోన్నతులు కల్పించాలని, అర్హులైన వారికి హాస్పిటల్ అడ్మిన్ పదోన్నతులు కల్పించాలని, కాంట్రాక్ట్ ఉద్యోగులకు 100 శాతం బేసిక్ డిఏ, హెచ్ఆర్ఏ చెల్లించాలన్నారు. 126 జీవోని సవరణ చేసి ఈఎస్ఐ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించి న్యాయం చేయాలని, జీవో 190 సవరణ చేసి మెడికల్ సబర్నేట్ సర్వీస్ ఉద్యోగులకు ఎమ్మెస్‌డబ్ల్యూ పదోన్నతులు కల్పించాలన్నారు. చీఫ్ ఆప్తాల్మిక్ ఆఫీసర్, డిప్యూటీ ఆప్తాలమిక్ ఆఫీసర్ పోస్ట్‌లను మంజూరు చేయాలన్నారు. డైరెక్టర్ సెకండరీ హెల్త్ సర్వీసులో పనిచేస్తున్న అర్హులైన నర్సింగ్ సిబ్బందికి నర్సింగ్ ట్యూటర్ పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఏఐటియుసి ఆవిర్భవించి 75 ఏళ్లు అవుతున్న సందర్భంగా డైమండ్ జూబ్లీ ఉత్సవాలను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించాలని ఈ సందర్భంగా లోగోను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటియుసి) యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సాయి సత్యనారాయణ, జిల్లా గౌరవ అధ్యక్షులు పడాల రమణ, నాయకులు సారిపిల్లి గంగరాజు, కొర్రయి రమేష్, ఎస్కే ఇబ్రహీం, ధనంజయ్, శివశంకర్, రమాశంకర్, మహమ్మద్ దురాని, ఎం.ఎస్.రఘునాథరావు, తదితరులు పాల్గొన్నారు.

చక్కెర వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - విశాఖపట్నం: డయాబెటిస్ అనేది రక్తంలో చక్కెర లేదా రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు పెరగడం వల్ల వచ్చే దీర్ఘకాలిక వ్యాధి అని, ఈ వ్యాధి పట్ల ఎంతో జాగ్రత వహించాలని లయన్స్ క్యాన్సర్ జనరల్ ఆసుపత్రి మేనేజింగ్ ట్రస్టీ ఆచార్య వి.ఉమామహేశ్వరరావు కోరారు. చక్కెర ఎక్కువగా తినడం, చక్కెర ఎక్కువ ఉన్న పదార్థాలు తినడం వల్ల డయాబెటిస్ వచ్చే ప్రమాదం ఉందని, ఆహారం, జీవనశైలి, జన్యు పరంగా కూడా డయాబెటిస్ వచ్చే అవకాశం ఉందన్నారు. టైప్ 1 డయాబెటిస్ (శరీరం ఇన్సులిన్ తయారు చేయదు), టైప్ 2 డయాబెటిస్ (శరీరం తగినంత ఇన్సులిన్ తయారు చేయదు లేదా దానిని సమర్థవంతంగా ఉపయోగించుకోదు). మొదటిది కొంత అరుదు జన్యుపరంగా వస్తుందని, టైప్ -2 డయాబెటిస్ 90 శాతం కేసులలో ఉంటుందన్నారు.

చక్కెరతో కూడిన ప్రాసెస్ చేసిన ఆహారాలు, చక్కెర-తీపి పానీయాల తీసుకోవడం తగ్గించండి. పండ్లు, కూరగాయలు అధికంగా ఉండే ఆహారం తీసుకోవాలని సూచించారు. శరీర బరువును అదుపులో ఉంచుకోవాలి. తగినంత నిద్ర అవసరమన్నారు. డయాబెటిస్ ప్రమాదాన్ని నివారించడానికి ప్రతిరోజూ వ్యాయామం చేయడం అవసరం అని తెలిపారు.

విశాఖపట్నంలో నూతన ఫుల్‌ఫిల్‌మెంట్ సెంటర్‌ను ప్రారంభించిన అమెజాన్

విశాలాంధ్ర - విశాఖపట్నం: రానున్న పండుగ సీజన్‌కు ముందస్తుగా, అమెజాన్ నేడు 12 కొత్త ఫుల్‌ఫిల్‌మెంట్ సెంటర్‌లు మరియు 6 సార్ట్ సెంటర్ల విస్తరణతో తన కార్యకలాపాల నెట్‌వర్క్‌లో ప్రధాన విస్తరణను ప్రకటించింది. ఈ విస్తరణ 100 ఒలింపిక్స్ పరిమాణ స్విమ్మింగ్ పూల్స్‌కు సమానమైన 8.6 మిలియన్ క్యూబిక్ అడుగుల ఇంక్రిమెంటల్ స్టోరేజ్ సామర్థ్యాన్ని జోడిస్తోంది. ఈ విస్తరణ మొదటి అమెజాన్ ఫుల్‌ఫిల్‌మెంట్ సెంటర్లను హుగ్లీ, తిరువళ్లూరు, కృష్ణగిరి, విశాఖపట్నం, హుబ్బళ్లితో సహా ఐదు నగరాలకు తీసుకువస్తోంది. హుబ్బళ్లి, త్రివేండ్రం, రాజ్‌పుర, గోరఖ్‌పూర్, మొరాదాబాద్, ప్రయాగ్‌రాజ్‌లలో కలిపి 500 కే చదరపు అడుగుల విస్తీర్ణంలో ఆరు కొత్త సార్టింగ్ సెంటర్‌లను ప్రారంభిచామని కంపెనీ ప్రకటించింది. ఈ ఏడాది జూన్‌లో అమెజాన్ ప్రారంభించిన 5 ఫుల్‌ఫిల్‌మెంట్ సెంటర్లు, 30కి పైగా లాస్ట్ మైల్ డెలివరీ స్టేషన్‌ల ఆధారంగా దీన్ని రూపొందించారు. ఇది ఇప్పటికే భారతదేశంలో అత్యంత అధునాతన ఇ-కామర్స్ నెట్‌వర్క్‌లలో ఒకటిగా ఉన్న దీన్ని మరింత బలోపేతం చేస్తుంది. కొత్త సైట్లను లాజిస్టిక్స్ పరిశ్రమలో అగ్రగామిగా ఉన్న వ్యూహాత్మక భాగస్వాములు నిర్వహిస్తూ, కార్యచరణ చేపడతారు. వీటి ద్వారా దేశవ్యాప్తంగా వినియోగదారులకు డెలివరీ వేగాన్ని గణనీయంగా పెంచుతారు. "భారతదేశం పండుగ సీజన్‌కు సిద్ధమవుతున్నందున, దేశవ్యాప్తంగా వినియోగదారులకు సేవలు అందిదంచేందుకు విక్రేతలను అనుమతించేందుకు మమ్మల్ని మేము మమ్మల్ని సిద్ధం చేసుకుంటున్నాము. ఇప్పుడు 12 కొత్త ఫుల్‌ఫిల్‌మెంట్ కేంద్రాలు, 6 కొత్త సార్ట్ సెంటర్లు దేశవ్యాప్తంగా వినియోగదారులకు వేగవంతమైన, సురక్షితమైన, మరింత విశ్వసనీయమైన డెలివరీలను అందించే మా సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుతాయి. భారతదేశంలోని ప్రతి పిన్-కోడ్‌లో వినియోగదారులను చేరుకునే వేగం, భద్రత, విశ్వసనీయతపై దృష్టి సారించిన భారతదేశంలోని ప్రముఖ లాజిస్టిక్స్ నెట్‌వర్క్‌లలో ఒకదాన్ని నిర్మించి, నిర్వహించడంపై మేము దీర్ఘకాలిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిర్వహిస్తున్నాము" అని అమెజాన్‌లో ఆపరేషన్స్ ఇండియా ఆస్ట్రేలియా విభాగం ఉపాధ్యక్షుడు అభినవ్ సింగ్ తెలిపారు.

ఫరెవర్ మిస్ ఇండియా విశాఖపట్నం 2025 విజేత డాక్టర్ సృజన దేవి

విశాలాంధ్ర - విశాఖపట్నం : జాతీయస్థాయిలో ప్రముఖ అందాల పోటీ నిర్వహణ సంస్థ "ఫరెవర్ మిస్ ఇండియా" పేరిట నిర్వహించే ఒక అందాల పోటీలో ఫరెవర్ మిస్ ఇండియా-2025 గా డాక్టర్ సృజన దేవి మిస్ విశాఖపట్నం-2025 కిరీటం గెలుపొంది విజేతగా నిలిచారు. త్వరలో జైపూర్ నగరంలో జాతీయ స్థాయిలో జరిగే గ్రాండ్ ఫినాలే ఈమె తుది పోటీలో పాల్గొననున్నారు. ఈ గ్రాండ్ ఫినలేలో ప్రతి రాష్ట్రం నుండి ఉత్తమంగా నిలిచిన ముగ్గురు కిరీటాలు గెలుపొందుతారని రాజ్ మతాజ్ సంస్థకు చెందిన డాక్టర్ మీనాక్షి అనంతరామ్ తెలిపారు. గతంలో నటి, మోడల్ శోభిత దూళిపాల, సేలినా జైట్లీ వంటి వారికి రాజ్ మతాజ్ సంస్థ శిక్షణ ఇవ్వటం జరిగిందన్నారు. ఈ మేరకు ఆదివారం డాక్టర్ సృజన దేవికి మిస్ విశాఖపట్నం 2025 పురస్కారం ప్రధాన వేడుక రాజ్ మతాజ్ సంస్థ నిర్వహించింది. ఈ వేడుకలలో హోం మంత్రి వంగలపూడి అనిత, బెల్ రైస్ కంపెనీ సీఎండి డాక్టర్ సి.రాఘవ రెడ్డి, కరణంరెడ్డి నరసింగ రావు, డాక్టర్ యార్లగడ్డ గీత, మెడికవర్ హాస్పిటల్స్ రీజనల్ డైరెక్టర్ ఎన్. పద్మజ, ప్రముఖ ఫోటోగ్రాఫర్ బి.కె.అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ రాధాష్టమి వేడుకలు

విశాలాంధ్ర - ఆనందపురం: గంభీరం ఐఐఎం రోడ్లో గల హరే కృష్ణ వైకుంఠంలో శ్రీ రాధా మదన్ మోహన్ మందిరంలో హరే కృష్ణ మూమెంట్ విశాఖపట్నం ఆధ్వర్యంలో శ్రీ రాధాష్టమి ని అత్యంత ఘనంగా నిర్వహించారు.శ్రీ కృష్ణాష్టమి తర్వాత 15 రోజులకు వచ్చే భాద్రపద శుక్ల అష్టమిని రాధాష్టమి ని జరుపుకుంటారు. ఈ సందర్భంగాఉదయం 11 గంటలకు శ్రీ రాధా కృష్ణ విగ్రహాలను పల్లకిలో ఉత్సవము సంకీర్తనల తో వైభోగముగా నిర్వహించడం జరిగింది . అలాగే శ్రీ రాధా మధన మోహన్ విగ్రహాలకు సప్త నదుల నుంచి (గంగ , యమునా,గోదావరి,సరస్వతి ,నర్మదా,సింధు,కావేరి) సేకరించిన జలాలతో,108 పవిత్ర జల కలశాలతో, పళ్ళరసాలు, పంచామృతం, పంచగవ్యాలతో, వివిధ పుష్పములతో అంగ రంగ వైభవముగా వేద మంత్రముల నడుమ అభిషేకము నిర్వహించడం జరిగింది.శ్రీ రాధా రాణి ప్రాముఖ్యతను హరే కృష్ణ మూవ్మెంట్ ప్రెసిడెంట్ డాక్టర్ నిష్కించిన భక్తదాస భక్తులకు వివరించారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో హరే కృష్ణ మూమెంట్ ప్రతినిధి యదురాజ దాస తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అముక్త్యా మాల్యద (హే ఓ డి ఫైనార్ట్స్ డిపార్ట్మెంట్) ఫైనార్ట్స్ డిపార్ట్మెంట్ న్యాయ నిర్ణితగా వ్యహరించారు.

భవిష్యత్తుకు మార్గదర్శకులు ఉపాధ్యాయులు

- ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసుల నాయుడు

విశాలాంధ్ర - గాజువాక: పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు మార్గదర్శకులు ఉపాధ్యాయులు అని ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసుల నాయుడు అన్నారు. జీవీఎంసీ 85 వార్డ్ పినపడక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు ఏర్పాటు చేసిన సభలో ఎం.ఎల్.సి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు కొరుప్రోలు కొండబాబు, విజయలక్ష్మిని ఉద్యోగ విరమణ షష్టిపూర్తి సందర్భంగా ఈ సభ ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పిల్లలను బావి పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు పాత్ర గణనీయమైనది అని అన్నారు. కురుప్రోలు కొండబాబు ఉపాధ్యాయ వృత్తికే రోల్డ్ మోడల్ అని ప్రశంసించారు. పి ఆర్ టి యు సంఘ భలోపతానికి ఎనలేని కృషి చేశారని అన్నారు. దసరా నాటికి ఉపాధ్యాయుల ఆర్థిక సమస్యలు ఒక కులిక్కి తీసుకొస్తామని తెలిపారు. ఇప్పటికే చాలామంది ఉపాధ్యాయులకు బకాయిపడిన డబ్బులు అందజేయడం జరిగిందని అన్నారు. పరవాడ మండల ఎంఈఓ గొంతిన సాయి శైలజ, పినవడక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి బ్రహ్మానందం సభ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో 85వ వార్డు ఇంచార్జ్ కార్పొరేటర్ ఇల్లపు ప్రసాదు, 85 వ వార్డు జనసేన పార్టీ అధ్యక్షులు గవర సోమశేఖర్ ఏ డి సి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ విశాఖ లైన్స్ క్లబ్బు ఇంచార్జ్ కడిమి హనుమంతరావు పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ వై శ్రీను పెదగంట్యాడ ఎంఈఓ కంకటాల రమణాజీ పి ఆర్ టి యు రాష్ట్ర జిల్లా మండల నాయకులు గోపీనాథ్ పెద్ది నాయుడు మహేష్ ఎం శ్రీనివాసరావు మాజీ పినమడక ప్రధాన ఉపాధ్యాయులు ఎం వెంకట్రావు శంకర్రావు, అజనో మోటో బయో ఫార్మసీ సర్వీసెస్ ఎండి కేవీపీ రాజు, హెచ్ఆర్ అభిరాం పాఠశాల ఉపాధ్యాయులు పిడి నాయుడు సూర్య ప్రకాష్, గ్రామ పెద్దలు, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు విద్యార్థులు పాల్గొన్నారు.

పారదర్శకంగా డీఎస్సీ నియామక ప్రక్రియను నిర్వహించాలి

విశాలాంధ్ర - విశాఖ సిటీ: పారదర్శకంగా డీఎస్సీ - 2025 నియామక ప్రక్రియను నిర్వహించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంస్థ (పి. డి. ఎస్. ఓ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.సురేష్ ఆదివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉపాధ్యాయ నియామక ప్రక్రియలో క్షేత్రస్థాయిలో జరుగుతున్న అనేక అవకతవకలను, గందరగోళాలను వెంటనే సరిదిద్దాలన్నారు. డీఎస్సీ పరీక్షా ఫలితాల విడుదల సమయంలో మెరిట్ జాబితాను ప్రకటించకుండా, అభ్యర్థులకు వ్యక్తిగత కాల్ లెటర్స్ పంపుతామని ప్రకటించడంతో ఎదురైన వ్యతిరేకత, ఆందోళనల కారణంగా ఆగస్టు 22న మెరిట్ జాబితాను ప్రకటించారు. నియామక ప్రక్రియలో అనేక అవకతవకలు చోటు చేసుకున్నాయని అభ్యర్థుల్లో తీవ్ర ఆందోళనలు, అనుమానాలు కలిగిస్తున్నాయన్నారు. 10 ఏళ్ల తర్వాత విడుదలైన 16,347 ఉపాధ్యాయ పోస్టుల కోసం రాష్ట్రవ్యాప్తంగా 5.77 లక్షల మంది అభ్యర్థులు ఎంతో ఆసక్తితో, కఠోర శ్రమతో కోచింగ్ తీసుకుని దరఖాస్తు చేసుకున్నారు. రాష్ట్రంలో 50,000 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికీ, గత పదేళ్లుగా ఏ ప్రభుత్వమూ వీటిని భర్తీ చేయలేదన్నారు. నేడు కేవలం 16,347 పోస్టుల భర్తీ ప్రక్రియలోనూ ఇంతటి నిర్లక్ష్యం, అవకతవకలు చోటుచేసుకోవడం సహించరానిదని ఆవేదన వ్యక్తం చేశారు. అభ్యర్థులు తాము ఎంపికైనారో లేదో, ఉద్యోగం వస్తుందో లేదో తెలియని అయోమయంలో ఉన్నారన్నారు. సెలక్షన్ జాబితాను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ప్రో కబడ్డీ లీగ్ సీజన్ 12 ఓపెనర్ కోసం దబాంగ్ ఢిల్లీ బెంగళూరు బుల్స్‌తో సన్నద్ధం

విశాలాంధ్ర - విశాఖపట్నం: సెప్టెంబర్ 2, 2025న బెంగళూరు బుల్స్‌తో జరిగే ప్రో కబడ్డీ లీగ్ సీజన్ 12 ప్రచారాన్ని ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నందున దబాంగ్ ఢిల్లీ కె.సి. మైదానంలోకి దూసుకెళ్లనుంది. సీజన్ 8 ఛాంపియన్లు టోర్నమెంట్ ప్రారంభంలోనే విజయంతో ప్రారంభించి బలమైన ఊపును పెంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. గతంలో ఆటగాడిగా జట్టును కీర్తించేందుకు నాయకత్వం వహించిన ప్రధాన కోచ్ జోగిందర్ నర్వాల్, జట్టు సంసిద్ధత మరియు పోరాట స్ఫూర్తిపై విశ్వాసం వ్యక్తం చేశారు. "జట్టు పదునుగా మరియు దృష్టి కేంద్రీకరించి కనిపిస్తోంది. నేను ఆటగాడిగా ఢిల్లీకి టైటిల్ గెలుచుకున్నాను, ఇప్పుడు కోచ్‌గా ఇంటికి తీసుకురావాలని నేను నిశ్చయించుకున్నాను" అని నర్వాల్ అన్నారు. సీఈఓ ప్రశాంత్ రమేష్ మిశ్రా కోచ్ ఆశావాదాన్ని ప్రతిధ్వనిస్తూ, ఈ సీజన్‌లో జట్టు సమతుల్యత మరియు లోతును హైలైట్ చేశారు. "అనుభవాన్ని యువతతో మిళితం చేసే దృఢమైన జట్టును మేము నిర్మించాము. మా దృష్టి స్థిరత్వంపై ఉంది మరియు మేము దాడి చేయడానికి, రక్షించడానికి మరియు మ్యాట్‌లో ఆధిపత్యం చెలాయించడానికి సిద్ధంగా ఉన్నాము" అని అతను చెప్పారు.దబాంగ్ ఢిల్లీ కె.సి. ఫిక్చర్స్ సీజన్ 12 (వైజాగ్ లెగ్) సెప్టెంబర్ 2 న దబాంగ్ ఢిల్లీ కె.సి. వర్సెస్ బెంగళూరు బుల్స్, సెప్టెంబర్ 4 న పుణేరి పల్టన్ వర్సెస్ దబాంగ్ ఢిల్లీ కె.సి., సెప్టెంబర్ 7 న దబాంగ్ ఢిల్లీ కె.సి. వర్సెస్ జైపూర్ పింక్ పాంథర్స్, సెప్టెంబర్ 9 న దబాంగ్ ఢిల్లీ కె.సి. వర్సెస్ బెంగాల్ వారియర్జ్, సెప్టెంబర్ 11 న దబాంగ్ ఢిల్లీ కె.సి. వర్సెస్ గుజరాత్ జెయింట్స్ సీజన్ ప్రారంభంలో ఢిల్లీ బలమైన పోటీదారులను ఎదుర్కొంటుందన్నారు. దబాంగ్ ఢిల్లీ కె.సి. ప్రో కబడ్డీ లీగ్ సీజన్ 12 కోసం జట్టు రైడర్స్ అషు మాలిక్ (సి), మోహిత్ దేశ్వాల్, అజింక్య పవార్, అక్షిత్ ధుల్, అనిల్ గుర్జార్, నీరజ్ నర్వాల్, విజయ్, డిఫెండర్స్ ఫజెల్ అత్రచాలి, సుర్జీత్ సింగ్, సందీప్ దేశ్వాల్, గౌరవ్ చిల్లార్, సౌరభ్ నందల్,

అమీర్ హొస్సేన్ బస్తామి, అనురాగ్ కుమార్, మోహిత్ నర్వాల్, రామన్ సింగ్ ఆల్ రౌండర్స్: అమిత్, అర్షం షేక్, ఆశిష్ సంగ్వాన్, నవీన్‌లు ఉన్నారు.

స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమ కార్యాచరణ

- అఖిలపక్షాలతో కలిసి స్టీల్ ప్లాంట్ రక్షణకై పోరాడుదాం
- జిల్లా వైసీపీ అధ్యక్షుడు కేకే రాజు పిలుపు

విశాలాంధ్ర - విశాఖ సిటీ: స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమ కారాచరణను రూపొందించుకొని పోరాడుదామని వైసిపి శ్రేణులకు వైసీపీ జిల్లా అధ్యక్షుడు కేకే రాజు పిలుపునిచ్చారు. ఆదివారం వైసీపీ నగర కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా పార్టీ సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. అన్ని వర్గాలను కలుపుకొని త్వరలో ఒక రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఇతర పార్టీలు, కార్మిక సంఘాలను కలుపుకొని అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి స్టీల్ ప్లాంట్ రక్షణకై పోరాడుదాం అన్నారు. నాగరానికి చెందిన కోట్ల రూపాయలు విలువైన ప్రభుత్వ భూములను లూలు మాల్, ఇతర ప్రైవేట్ సంస్థలకు దారతత్వం చేయడాన్ని వ్యతిరేకిస్తూ పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయాలన్నారు. జీవీఎంసీలో వైసీపీ పార్టీ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న కార్పొరేటర్లు వార్డులలో అభివృద్ధి కార్యక్రమాల కొరకు జిల్లా కలెక్టర్, కమిషనర్ కి వినతి పత్రాలు అందజేయాలని, పార్టీకి సంబంధించి బూత్ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అన్ని విభాగాలు సంబధించిన కమిటీలు ఏర్పాటు చేయాలని దిశా నిర్దేశం చేశారు. సమావేశంలో శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మాజి మంత్రి గుడివాడ అమర్నాద్ , పసుపులేటి బాల రాజు , పార్లమెంట్ పరిశీలకులు శ్రీ కదిరి బాబు రావు, సమన్వయ కర్తలు వాసుపల్లి గణేష్ కుమార్, మొల్లి అప్పారావు , తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి శాసన మండలి సభ్యులు కుంభ రవి బాబు , మాజీ శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి , తైనాల విజయ కుమార్ , తిప్పల గురుమూర్తి రెడ్డి , చింతలపూడి వెంకట రామయ్య , మాజీ నగర మేయర్ గోలగాని హరి వెంకట కుమారి, డిప్యూటీ మేయర్ కోటమూరి సతీష్, కార్పొరేటర్లు, పార్టీ కార్యలయం పర్యవేక్షకులు రవి రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధి, పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు పాడాడ రమణికుమారి, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.